సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
బుధవారం, జూలై 10, 2024
డిజిటల్



# కాంగ్రెస్ రాజ్యాంగాన్ని అవమానిస్తోంది

2 లో..

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్

- సుప్రీంకోర్టు తలుపులు తడతాం
- హామీలను పక్కన బెట్టి ఎమ్మెల్యేను ఫిరాయిస్తున్నారు
- ఓటమికి తప్పు మాదే
- ప్రజలతో మామేకం కాలేపోయాం

రాజ్యాంగాన్ని కాపాడుతామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు అదే రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ వ్యా ఖ్యానించారు. చేరికల విషయంలో కాంగ్రెస్ అవలం భిస్తున్న ద్వంద్వ వైఖరిపై త్వరలోనే లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తామని చెప్పారు. ఈ విషయంలో త్వరలోనే సుప్రీంకోర్టు తలుపులు తడతామని ఎన్నికల కమిషన్, రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయం లో న్యాయ నిపుణులు, రాజ్యాంగ నిపుణులతో చర్చించేందుకే తాను, హరీశ్‌రావు రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్నామని వివరించారు.

- న్యూఢిల్లీ




4 లో..

## సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగం

### ప్రకటించిన సీఎం రేవంత్

### ఇంటిస్థలం కూడా ఇచ్చేందుకు నిర్ణయం

తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) : హైదరాబాద్‌కు చెందిన టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు తెలంగాణ ప్రభుత్వం సర్కార్ కొలువు ఇవ్వనుంది. వెస్టిండీస్, అమెరికా వేదికగా జరిగిన టీ-20 వరల్డ్ కప్ టైటిల్ గెలిచి టీమిండియా విశ్వవి జేతగా నిలిచింది. ఈ జట్టులో సభ్యుడైన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉద్యోగం, ఇంటి స్థలం ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్ : 99854 44342

# కాంగ్రెస్ రాజ్యాంగాన్ని అవమానిస్తోంది

- మాజీ మంత్రి కేటీఆర్
- సుప్రీంకోర్టు తలుపులు తడతాం
- హామీలను పక్కన బెట్టి ఎమ్మెల్యేను ఫిరాయిస్తున్నారు
- ఓటమికి తప్పు మాదే
- ప్రజలతో మామేకం కాలేపోయాం



**న్యూఢిల్లీ :** రాజ్యాంగాన్ని కాపాడుతామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు అదే రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చేరికల విషయంలో కాంగ్రెస్ అవలంభిస్తున్న ద్వంద్వ వైఖరిపై త్వరలోనే లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తామని చెప్పారు. ఈ విషయంలో త్వరలోనే సుప్రీంకోర్టు తలుపులు తడతామని ఎన్నికల కమిషన్, రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయంలో న్యాయ నిపుణులు, రాజ్యాంగ నిపుణులతో చర్చించేందుకే తాను, హరీశ్‌రావు రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్నామని వివరించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు తమ పార్టీకి చెందిన 6 మంది ఎమ్మెల్సీలు, ఏడుగురు ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని మండిపడ్డారు. పార్టీ ఫిరాయించిన కేకేపై రాజ్యసభ చైర్మన్ అనర్హత వేటు వేస్తారనే భయంతోనే ఆయన ఎంపీ పదవికి రాజీనామా చేశారని చెప్పారు. రాష్ట్రంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోరనే భావనతో ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించడం లేదని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు.2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు.ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తామన్నారు. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారన్నారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనన్నారు. ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన గ్యారెంటీలు ఊసే లేదన్నారు.గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ, ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారన్నారు. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారని ఎద్దేవా చేశారు.

### ఓటమికి మాదే తప్పిదం..


బీఆర్ఎస్‌ను తిరిగి టీఆర్ఎస్ గా మార్చడం పూర్తిగా కేసీఆర్ ఇష్టం అని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల్లో మా పార్టీ ఓటమికి ప్రజలతో మాకు ఏర్పడిన గ్యాప్ కారణమన్నారు. మా వైఖరి మార్చుకోవాల్సిన అవసరం ఉందని మా ఓటమికి ప్రజలను తప్పు బట్టం లేదని తప్పు మేమే చేశామని చెప్పారు. పార్టీలో తెలంగాణ పేరు మార్చడం వల్ల ఓడిపోయాం అనడానికి ఆధారం లేదన్నారు. హైదరాబాద్‌లో అన్ని సీట్లు గెలిచామని, చేసిన అభివృద్ధిని మేము చెప్పుకోలేకపోయామన్నారు. మాకు అహంకారం ఉందని కృత్రిమ ప్రచారం సృష్టించారని ఆత్మవిశ్వాసం, అహంకారానికి తేడా తెలియదన్నారు. అభివృద్ధిలో మాతో పోటీ పడలేనివారే అహంకారం అని ప్రచారం చేశారన్నారు. పేదలకు పెద్ద ఎత్తున పథకాలు ఇచ్చినా ఏపీలో జగన్ ఓడిపోవడం ఆశ్చర్యం కలిగించిందని, అయినా 40 శాతం ఓట్లు సాధించడం మామూలు విషయం కాదన్నారు. పవన్ విడిగా పోటీ చేసి ఉంటే ఫలితాలు మరో విధంగా ఉండేవన్నారు. ప్రతిరోజూ జనంలోకి వెళ్లే కేతిరెడ్డి ఓడిపోయారని సంచులతో దొరికినవాడు సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. జగన్ ను ఓడించేందుకు షర్మిల ను ఒక వస్తువులా ఉపయోగించారని అంతకు మించి షర్మిల ఎఫెక్ట్ ఏమీ లేదన్నారు. ఫిరాయింపుల వల్ల మాకు లాభం ఏమి జరగలేదని, ఎమ్మెల్యేలను చేర్చుకుని నష్టపోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చెప్పారు. మా పార్టీలు చేరిన వాళ్ళల్లో పది మంది ఓడిపోయారని చెప్పారు. పార్టీ ఫిరాయించిన వారి విషయంలో సుప్రీం తీర్పు ప్రకారం మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని ప్రజలు ప్రస్తుతం ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి వ్యత్యాసం చూస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని విమర్శించారు. ఆయన పాలన వదిలేసి రాజకీయం చేస్తున్నారన్నారు. అధికారులు మా చేతుల్లో ఉన్నారంటే అది వారి చేతగాని తనం అన్నట్టే కదా అని ప్రశ్నించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని ప్రజలు డెంగ్యూ, మలేరియా బారిన పడుతున్నారన్నారు.



## మా ప్రభుత్వంతోనే ప్రజాపాలన

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్, శంబిపూర్ గ్రామం, కెవిఆర్, స్ప్రింగ్ హుడ్స్, ప్రణీత్ కాలనీలలో వాసులు త్రీఫేస్ కరెంటు సమస్య ఉందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు వెంటనే స్పందించిన హనుమంత్ రెడ్డి త్వరలో అధికారులతో మాట్లాడి శంబిపూర్ గ్రామం లోనే సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. మా ప్రభుత్వం పేద ప్రజల సమస్యలు తీర్చడానికి ఎప్పుడు ముందే ఉంటుందని మా ప్రభుత్వంలోనే ప్రజాపాలన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందన్నారు. అన్ని విధాలుగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని తెలిపారు.



## సాయిబాబాకి ప్రత్యేక పూజలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** 'జాతీయ స్ఫూర్తి సేవారత్న' అవార్డు లభించిన సందర్భంగా కోరుట్ల సాయిబాబా దేవాలయంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మిత్రులతో కలిసి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, ఇట్యాల రాజేందర్, దాసరి రమేష్, శనిగారపు రాజేష్, షాహేద్, దినేష్ లు పాల్గొన్నారు.



## డయేరియా నివారణకు కృషి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలనీలో (ఐడీసీఎఫ్) ఇంటెన్సీ ఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్ సర్వేను మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సర్వేను ఈ నెల 1వ తేదీన ప్రారంభించినట్లు తెలిపారు.. నిరంతరంగా ఆగస్టు 31 వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శ్రీదేవి, ఆశ వర్కర్ గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** రాష్ట్ర ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా కాసుల బాలరాజు నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడంతో కోటగిరి అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాకాయలు పేలుస్తూ నాయకులు పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొట్ట మనోహర్ మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేసిన వ్యక్తి కాసుల బాలరాజ్ అని కొనియాడారు. నియోజకవర్గంలో మండలాలలో, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండటానికి ఆయన ముందుండి కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకుని కాంగ్రెస్ నాయకులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ పార్టీ నిలబెట్టిన వ్యక్తి అని పేర్కొన్నారు.రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ, ఆయన చేసిన సేవలను నమ్మి రాష్ట్ర ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ నియమించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ ఎంపిటిసి కొట్టం మనోహర్, వైస్ ఎంపీపీ శ్రీనివాస రావు, బర్ల మధు, నాయుడు కోటేశ్వరరావు, కిషోర్ బాబు, బర్ల రవి, సాయిలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీ ధర్మపురి అరవింద్‌కు పరామర్శ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి గారి తండ్రి ధర్మపురి శ్రీనివాస్ ఇటీవల మరణించగా వారి స్వగృహం నిజామాబాద్ లో కలిసి పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వారితోపాటు డా.సత్యనారాయణ, మారు సాయిరెడ్డి, దారిశెట్టి రాజేష్, సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్, నేమురి సత్యనారాయణ తదితరులున్నారు. అలాగే అరవింద్ ను రాష్ట్ర ఐఎంఏ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు, కోరుట్ల ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ రేగొండ రాజేష్ పరామర్శించారు.



# పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** పారిశుద్ధ్య పనులను కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి పర్యవేక్షించారు. వర్షాకాలం దృశ్య డెంగ్యూ, మలేరియా ఇతర అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రతి వార్డులోని కొన్ని ఇళ్లలో నిల్వ ఉన్నటువంటి నీటిని తీయించడం జరిగింది. అంటు వ్యాధులు ప్రబలకుండా ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని పట్టణ ప్రజలకు ఆయన తెలియజేశారు. ఇంటి ఆవరణలో నిలువ నీటిని ఉంచుకోకూడదు. ఇంటి చుట్టూ ఎలాంటి చెత్తాచెదారం లేకుండా చూడాలి. దోమలు గుడ్లు పెట్టి పెరుగుదలకు అనుకూలంగా ఉండే పూల కుండీలు, డ్రమ్ములు, పాత టైర్లు, కూలర్లు, కొబ్బరి చిప్పలు మరియు మూత పెట్టని నీళ్ల కుండీలలో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను, పాత సామాన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. దోమ కాటు బారి నుండి తప్పించుకునేందుకు దోమ తెరలను, నివారణ మందులను ఉపయోగించాలి. చేతులు, కాళ్ళు పూర్తిగా కప్పి ఉంచే పొడవాటి



దుస్తులను మాత్రమే ధరించాలి. సాయంత్రం వేళలో కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. నీటి నిల్వలు గల వాటిని ఖాళీ చేసి డ్రై డే ను పాటించాలి. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు ఈ కార్యక్రమంలో పాల్గొని మీ ఇంట్లో మరియు ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలి. ప్రజలందరూ పైన తెలిపిన సూచనలు పాటించి వ్యాధుల బారి నుండి దూరంగా ఉండాలని ఆయన సూచించారు.





## రేషన్ బియ్యం పట్టివేత : కేసు నమోదు

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లి గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం కలిగి ఉన్న ఆటో ఉన్నదని సమాచారం రావడంతో తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ సిబ్బందితో కలిసి పాపయ్యపల్లి గ్రామానికి వెళ్లగా అక్కడ ప్యాసింజర్ ఆటోలో అక్రమ తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఆటో ఓనర్ ను విచారించగా తన పేరు మోతే విజయ్, గ్రామం బద్దెనపల్లి అని తెలిపి తాను అధిక లాభాల కోసం పీడీస్ బియ్యం దందా చేస్తున్నానని ఒప్పుకున్నాడు. గ్రామాలలో సేకరించిన రేషన్ బియ్యాన్ని చిన్నకోడూరు మండలం రామంచ గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తికి అధిక లాభాల అమ్ముకుంటానని తెలిపాడు. దీంతో ఆటోని, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మోతే విజయ్, నరేష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. రేషన్ బియ్యాన్ని పట్టుకోవడంలో ఎస్సై వెంట కానిస్టేబుళ్లు సంపత్ కుమార్, రామ్మోహన్ ఉన్నారు.

## మొక్కలు నాటిన ఎంపీడీవో

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవంలో భాగంగా కోరుట్ల మండల ఎంపీడీవో రామకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాష్ట్రంలో అడవుల శాతం పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియాంక, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గంగుల నరేషం, ఎంపీఓ నీరజ, పంచాయతీ కార్యదర్శి అనూష, ఏపీవో మమత, నాయకులు గుగ్గిల్ల శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు, మహిళా సంఘాల సిఏలు సమీనా, మాధురి, మహిళలు సుప్రియ, పల్లవి, అంగన్వాడి కార్యకర్తలు మంజుల, గీత, ఆశ కార్యకర్తలు లయ, రాధ పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** అఖిల భారత విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఏబీవీపీ జాతీయ విద్యార్థి దినోత్సవ సందర్భంగా కోరుట్లలోని పాత మున్సిపల్ ముందు ఉన్న ఏబీవీపీ జెండా వద్ద ఏబీవీపీ జెండా ఎగుర వేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల నగర కార్యదర్శి మడవేణి సునీల్ మాట్లాడుతూ కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జ్ఞానం! శీలం!! ఏకత!!! పరిషత్ ప్రత్యేకం.. అంటూ క్షణం క్షణం మా కణం కణం... భారతమాతకే సమర్పణం. జనంలోని జ్యోతులం.. జాతికొరకు వెలుగుదాం.. అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంభవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని, జాతీయ జెండా కొసం దేశం కొసం ప్రాణ త్యాగాలు చేసిన రామన్న గోపన్న జితేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్ లాంటి వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలనీ ఆయన అన్నారు. అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 76వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ విభాగ్ కన్వీనర్ పవన్ , సంజీవ్ , మహదేవ్ , వికాస్, మణిదీప్, మనీష్, పవన్, దక్షిణామూర్తి , తిలక్ , నితీష్ కుమార్, రాకేష్ పాల్గొన్నారు.






## హర్షవర్ధన్‌కు ఎస్ఐ సన్మానం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి హర్షవర్ధన్ రాజు ఇటీవలే అండర్ 12 రన్నింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రాణించి ప్రశంస పత్రం స్వీకరించిన సందర్భంగా మల్లాపూర్ ఎస్ఐ పబ్బ కిరణ్ కుమార్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో హర్షవర్ధన్ రాజు తండ్రి రాష్ట్రస్థాయి యువ పురస్కార్ అవార్డు గ్రహీత విష్ణువర్ధన్ రాజు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన కేతిరెడ్డి మోహన్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించగా, మంగళవారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, మెటుపల్లి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మెటుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, నర్సారెడ్డి, గంగా నరసయ్య, శేఖర్ రెడ్డి, స్వామి, వెంకటి, సైదు గంగాధర్ తదితరులు ఉన్నారు.



## రాగి జావా పంపిణీ పరిశీలన

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాగి జావా వడ్డన చేసే సమయంలో స్థానిక మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించి, తనిఖీ చేశారు. మెనూ ప్రకారం రాగిజావను విద్యార్థులకు అందజేస్తున్నారా? లేదా? అని విద్యార్థిని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, బర్ల రవి, శ్రీధర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగం

## ప్రకటించిన సీఎం రేవంత్

### ఇంటిస్థలం కూడా ఇచ్చేందుకు సిద్ధం

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** హైదరాబాద్‌కు చెందిన టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు తెలంగాణ ప్రభుత్వం సర్కార్ కొలువు ఇవ్వనుంది. వెస్టిండీస్, అమెరికా వేదికగా జరిగిన టీ-20 వరల్డ్ కప్ టైటిల్ గెలిచి టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఈ జట్టులో సభ్యుడైన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉద్యోగం, ఇంటి స్థలం ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో లేదా చుట్టుపక్కల ప్రాంతాల్లో అందుకు అనువైన ఇంటి స్థలాన్ని వెంటనే గుర్తించాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలసిందిగా అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డిని మహ్మద్ సిరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చిన హైదరాబాదీ పేసర్ సిరాజ్‌ను రేవంత్ అభినందించారు. మహ్మద్ సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని కొనియాడారు.



## డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నూకపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.32 కోట్లు మంజూరు చేయగా, డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను,డ్రైనేజీ లు, ట్రాన్స్ ఫార్మర్ లు, సెప్టిక్ ట్యాంక్, వివిధ అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మంగళవారం పరిశీలించారు.



## అమ్మపేరుతో మొక్కలు నాటాలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** త్యాగశీలి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల్లో భాగంగా రాష్ట్ర స్థాయి నాయకులు,జిల్లా,మండల పోలింగ్ బూత్ నాయకులు అందరూ కలిసి అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని బీజేపీ పార్టీ,కార్యక్రమ ఇంచార్జి యెండల లక్ష్మీ నారాయణ పిలుపు మేరకు కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్ తన తల్లితో కలిసి మంగళవారం ఒక మొక్కను నాటారు.




## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం ప్రమాదకరం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** 'సోషల్ మీడియా ద్వారా ఇతరులను కించపరచడం మంచి పద్ధతి కాదు అని సోషల్ మీడియా అంటే నలుగురికి ఉపయోగపడేలా ఉండాలి కానీ ఒకరిని కించపరిచేలా ఉండకూడదని సమాజానికి అత్యంత ప్రమాదకరమం' అని అంతర ఫౌండేషన్ ఫౌండర్ కాంగ్రెస్ నాయకురాలు జోష్న శివారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక తండ్రి కూతురు సరదాగా వీడియో చేయగా దానిపై డార్క్ కామెడీ పేరుతో సమాజం తలదించుకునేలా కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే వ్యాఖ్యలు గౌరవప్రదంగా ఉండాలనేది మా అభిప్రాయం అన్నారు. అంతర ఫౌండేషన్ ద్వారా డిజిటల్ సివిలిటీ ప్రచారాన్ని సామాజిక మధ్యమాలలో ప్రారంభించారు ఇతరుల పట్ల మంచి అభిప్రాయంతో ఉండాలని పిలుపునిచ్చారు.



## నీటి సమస్య రావొద్దు

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ, డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని లాల్ సాహెబ్ గూడలో మునుపెన్నడూ లేనివిధంగా నీటి సరఫరా వారానికి ఒకసారి జరుగుతుందని, అదేవిధంగా డి.పోచంపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నీటి కనెక్షన్ లు అందించి నియోజకవర్గంలో నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి రథయాత్ర

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి నంది చౌక్, కార్గిల్ చౌక్, కొత్త బస్టాండ్ నుండి గాంధీ రోడ్ మీదుగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర ఘనంగా కొనసాగింది. ముఖ్య అతిథులుగా కోరుట్ల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో స్వామివారి రథాన్ని లాగుతూ భక్తులు పరమానందాన్ని పొందారు. హరే కృష్ణ హరే కృష్ణ... కృష్ణ కృష్ణ హరే హరే అంటూ స్వామివారి రథం ముందు నృత్యాలు చేశారు. 11వ తేదీ రాయికల్,13వ తేదీ జగిత్యాల, 15వ తేదీ కరీంనగర్ పట్టణాల్లో రథయాత్ర నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.







## ప్రభుత్వ భూమిని కాపాడాలి

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

### అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) డి. విజయేందర్ రెడ్డి కి వినతి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కుత్బుల్లాపూర్ మూసాపేట్ మండలాల పరిధిలోని మూసాపేట్ గాజులరామారం గ్రామాల సరిహద్దులో ఉన్న సర్వేనెంబర్ 348/1 గల పరికిచెరువును హిందూ ముస్లిం స్మశానవాటికలను కబ్జాలకు గురికాకుండా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) డి విజయేందర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్ మూసాపేట్ మండలాలలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని అమాయక పేదలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని, సర్వే నెంబర్ 348/1 గల పరికిచెరువును దాని ఆనుకొని ఉన్న హిందూ ముస్లిం స్మశానవాటికలను సైతం కబ్జాలు చేస్తున్నారని ఈ కబ్జాలపై సమగ్ర దర్యాప్తు చేసి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన విజేందర్ రెడ్డి త్వరగా విచారణ చేపట్టి కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.